# యథేచ్ఛ

నందకిషోర్ కవిత్వం



*Five stages of slow death in love..*


| | |
|---|---|
| Serenade | 9 |
| Solitude | 27 |
| Confession | 43 |
| Soliloquy | 63 |
| Post Script | 79 |

# On an autumn night

నీలోపలి వణుకు చూసే
గదినిండా చలి

నీ చేతుల్ని వెలిగించింది
చీకటి

★

నీ పిలుపువిని
నదుల్లోపలి ప్రతిధ్వనిలో
హృదయాన్ని దాచుకుని-

నీ సరిహద్దులు తెలీక
దిగంతరేఖని చెరిపివచ్చాను.

★

నీ పరిమళం భూమినిండాలని
గాలి తనని తాను చీల్చుకుపోయింది.

*07-11-14*

# Having nothing

అందరూ ఉంటారు నీకు. రంగులు అద్దేవాళ్ళు. మెరుగులు దిద్దేవాళ్ళు. చుట్టూ నాల్గు చక్కని రేఖల్తో హద్దులు గీసేవాళ్ళు.

నాకో– నాకు ఎవరూ ఉండరు. చీకట్లో తిరగడం అలవాటు. చలికి వణికినపుడన్నా దుప్పటి కప్పుకోను. ఆకలికి స్పృహతప్పినా చేతులు కట్టుకు నిల్చుంటాను.

★

అందరూ కావాలి నీకు. అపురూపంగా తడుముకునేవాళ్ళు. అయిష్టంగా తలుచుకునేవాళ్ళు. కదలకుండా ఉన్నందుకు కావాలిసినంత అభినందించేవాళ్ళు.

నాకో– నాకు ఎవరూ వద్దు. పువ్వులు, పిట్టలు నాతో స్నేహంగా ఉంటాయ్. నదులు నన్ను హత్తుకుంటాయ్. పిల్లలకి నాతో ఆడటం ఇష్టం.

★

పాదాల కింద పేర్లు రాసుకుని సొంతమనుకునేవాళ్ళు, అద్దాలకింద సమాధిచేసి గోడకి తగిలించేవాళ్ళూ– నీవాళ్ళు.

# It's too late

1

మిట్ట మధ్యాహ్నం-

చింతచెట్టు కింద కూర్చున్న నిన్నూ, కాకుల అరుపుల్నీ, దూరంగా పారుతున్న నీళ్ళ శబ్దాన్నీ, ఆకులు కదిలినపుడల్లా మెరుస్తున్న నీడల్నీ ఒక బొమ్మ గీయలానుకున్నాను.

కుదర్లేదు. విసుక్కుంటూ అక్కడ్నుంచి నడిచిపోయాను.

2

అర్ధరాత్రి-

చింతచెట్టు కింద కూర్చున్న నిన్నూ, కీచురాళ్ళ అరుపుల్నీ, దగ్గరగా వినిపిస్తున్న నీళ్ళ శబ్దాన్నీ, మేఘాలు కదిలినపుడల్లా మెరుస్తున్న వెన్నెల్నీ ఒక బొమ్మ గీయాలనుకున్నాను.

కుదర్లేదు. భయంతో అక్కడ్నుండి పారిపోయాను.

# Apart from writing

ఎవరూ నీ సొంతం కాదు. నీ చేతుల్లో ఎదిగే ఈ పిల్లలు, నీ రెక్కల్తో ఎగిరే ఈ పక్షులు, నీ కళ్ళలో నిండిన ఈ చందమామ– ఏదీ నీ రక్తం కాదు.

★

ఎవ్వరూ నీతో ఉండరు. ఎదురు పడినంతనే తలలు పగలగొట్టుకునే మనుషుల మధ్య.. చేయి కలిపినందుకే చేతులు కాల్చుకునే నియమనిబద్ధ జీవితాల మధ్య.. ఒంటరిగా బతకడం– అడవి ముళ్ళమీదుగా వీచే పదునెక్కిన గాలిని శ్వాసించడం.

★

నమ్మకున్నా సరే! చేతులకి భాష ఉంటది. చూపుకి ప్రాణం ఉంటది. మాట్లాడిన ప్రతీ మాటకి ఏదో ఒక అర్థం ఉంటది. తిరిగిన ప్రతీ చోట వదిలిపోనిది స్పర్శ. నిల్చున్న ప్రతీచోట నిలిచిపోనిది కాలం. రహస్యంలోకి విచ్చుకున్నదే ఆత్మ. రాత్రి చివర వేచి ఉన్నదే ఉదయం.

★

సరే! ఏమీ చేయలేకపోతే హాయిగా నిద్రపోదాం. ఏదీ చేతగాకపోతే తీరిగ్గా ఊపిరి తీసుకుందాం. యుద్ధంలో తెగిపడి గిలగిలా కొట్టుకునేందుకు శరీరాన్ని మరింత అందంగా ఉంచుకుందాం.

# Destiny

1

ఇది సముద్రాన్ని ధిక్కరించిన ఒక చేపపిల్ల కథ. ఆకాశాన్ని చీల్చుకుపోయిన ఒక నేలగువ్వ కథ. మనుషుల్ని వెతుక్కుంటూ తప్పిపోయిన ఇద్దరు పసిపిల్లల కథ. ఒక ప్రేమకథ.

2

అనగనగా ఒక చేపపిల్ల. జీవితమంటే ఊపిరాడని నిశ్శబ్దమనీ, నదికి తిరిగి వెళ్ళనివ్వని పరిస్థితులు తనను పెనవేసుకున్నాయనీ అనుకుంటూ ఉండేది.

అనగనగ ఒక నేలగువ్వ. జీవితమంటే రంగురంగుల ప్రపంచమని, ఆకాశాన్ని దాటలేని అశక్తత తనలోనే ఉందనీ అనుకుంటూ ఉండేది.

3

ఎవరు ముందు, ఎవరు తర్వాత అనేది నాకూ తెలీదు. ఇద్దరూ ప్రేమించుకున్నారు. ఒకర్ని చూస్తూ ఒకరు కాలం గడిపారు. ఎంతో కాలం పట్టలేదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Yathechcha**

* * *